ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది.30.01.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్ లో ఈరోజు అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రభుత్వం కోరింది.
2. హిమాచల్ ప్రదేశ్ లో - జలవిద్యుత్ ప్రాజెక్టుల పట్ల - తెలంగాణ ప్రభుత్వం- ఆసక్తి కనబరుస్తోంది.
3. పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను కృతిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్), డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
4. రాబోయే నెలల్లో భారత్ - తన సొంత ఏఐ నమూనాను రూపొందిస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి - అశ్విని వైష్ణవ్ చెప్పారు.

--------------------

**ALL PARTIES**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్ లో ఈరోజు అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం

అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరింది. సమావేశం అనంతరం పార్లమెంటరి వ్యవహారాల శాఖ - మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.. రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారని, రాష్ట్రపతి ప్రసంగం అనంతరం - ఆర్థిక సర్వేను సభకు అందజేస్తామని తెలిపారు. మరుసటి రోజు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు. అనంతరం - రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలు జరుగుతాయని, ఆ తర్వాత బడ్జెట్‌పై చర్చలు జరుగుతాయని రిజిజు పేర్కొన్నారు. ఫిబ్రవరి 13 వరకు బడ్జెట్‌పై చర్చలు కొనసాగుతాయి. కొంత విరామం తర్వాత బడ్జెట్ సమావేశాలు మార్చి 10న మళ్లీ ప్రారంభమవుతాయి.

**NSD**

--------------------------

**BHATTI**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ఢిల్లీలో - హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 400 మెగా వాట్ల SELI, 120మెగావాట్ల MIYAR జలవిద్యుత్ ప్రాజెక్టుల పట్ల తెలంగాణ ఆసక్తిని కనబరుస్తున్నట్లు - అధికారిక లేఖను అందజేశారు. దీనిపై ముసాయిదా అవగాహన ఒప్పందాన్ని వేగవంతం చేయాలని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిని - భట్టి విక్రమార్క అభ్యర్థించారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల - బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్ ఫర్ - BOOT పథకం కింద - 22 జలవిద్యుత్ ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఆహ్వానించింది. దీనిపై స్పందించిన తెలంగాణ విద్యుత్ శాఖ అధికారుల బృందం - హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించి

ప్రతిపాదనలను అధ్యయనం చేసి, 100 మెగావాట్ల కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులపై ఆసక్తి కనబరిచింది.

**PN**

-----------------------

**ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఏఐ**

పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను కృతిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్), డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా - విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులు, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఈ రోజు సందర్శించింది. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల్లో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ కో ఫౌండర్ నందన్ నీలేకని, ఇతర ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు చర్యలపై - చర్చించింది.

**PN**

----------------------------

**LABOUR MEETING**

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జాతీయ స్థాయి కార్మిక మంత్రులు, కార్యదర్శుల రెండు రోజుల సమావేశం ఈ రోజు న్యూఢిల్లీలో ముగిసింది. ఈ సమావేశానికి కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి - డాక్టర్ మన్సుఖ్ మాండవీయా అధ్యక్షత వహించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయడానికి తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని డాక్టర్ మాండవీయ అన్నారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులతో పాటు - భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

**NSD**

-------------------------

**GRMB**

జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారి ఎ.కె. ప్రధాన్ – గోదావరి నది యాజమాన్య నిర్వాహక బోర్డు కొత్త అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని జల్ శక్తి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ప్రధాన్ తక్షణమ్ ఛైర్మన్‌గా తన కొత్త బాధ్యతలను స్వీకరిస్తారు.

**PN**

------------------------------

**JPC-WAQEL**

ఎంపీ జగదాంబికా పాల్ అధ్యక్షతన వక్ఫ్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ తన నివేదికను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో సమర్పించింది.

**NSD**

------------------------

**నాగర్‌కర్నూల్ జిల్లా**

నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి, పర్యాటకరంగానికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముందుగా సొంత జిల్లా నుంచి మంత్రి టూరిజం పాలసీ రూపకల్పనపై చర్చలు ప్రారంభించినట్లు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. అలాగే జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వాటి అమలు తీరుపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

**PTC నాగర్‌కర్నూల్**

---------------------------

**TG-MAHATMA**

మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఈ రోజును అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన వారందరి త్యాగాలను స్మరించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గాంధీ అనుచరులు

ఆయనకు ఇష్టమైన భజనలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రార్ధనా సమావేశాలు నిర్వహించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ వద్ద – పుష్పాంజలి ఘటించారు.

**PN**

----------------------------

**VAISHNAV**

రాబోయే నెలల్లో భారత్ - తన సొంత ఏఐ నమూనాను రూపొందిస్తుందని ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి - అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... భారతదేశపు ఈ నూతన నమూనా ప్రపంచంలోని అత్యుత్తమ నమూనాతో పోటీ పడగలదని చెప్పారు. మన దేశం స్వంత ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనల కోసం ఒక ప్రణాళికను రూపొందించింది. ఏఐ సేఫ్టీ ఇన్‌స్టిట్యూషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా మంత్రి ప్రకటించారు. 18 వేల 693 GPUలతో కామన్ కంప్యూట్ సదుపాయం ప్రారంభించారని, భవిష్యత్ లో స్టార్టప్‌లు, పరిశోధకులు డెవలపర్లకు ఇది అందుబాటులో ఉంటుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

-------------------------------

**వికారాబాద్ జిల్లా**

మహిళలకు లైంగిక వేదింపులకు గురవుతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో లైంగిక వేదింపులు, మహిళల హక్కులపై వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు చట్టాలపై శీతల్ ఈ రోజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లయితే అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీకి తమ సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.

stringer

-------------------------------

**POLICE-CPR**

హైదరాబాద్, బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ బిల్డింగ్‌లో - నాలుగు రోజుల CPR శిక్షణ కార్యక్రమాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ - సివి ఆనంద్ ఈ రోజు ప్రారంభించారు. మెహిదీపట్నంలోని మైత్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి - సీపీఆర్ నైపుణ్యాలు కల్పించేందుకు ఈ శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్ సీపీఆర్ శిక్షణ - పోలీసు సిబ్బందికే

కాకుండా అత్యవసర పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. మొదటి దశలో 1,409 మంది పోలీసు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మైత్రీ హాస్పిటల్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపుతూ.. రెండవ దశలో 1,248 మంది హైదరాబాద్ సిటీ పోలీసు అధికారులు పాల్గొంటారని తెలియజేశారు.

**PTC/HYD**

------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 30th JAN, 2025**
**SDP:HR (Released at 16:39) PAGE NO: 01**

**POLICE-CPR:** A four-day CPR (Cardiopulmonary Resuscitation) training program was inaugurated by CV Anand, Director General and Commissioner of Police, Hyderabad, at the Command Control Building in Banjara Hills in Hyderabad today. The training is being conducted under the auspices of Mythri Hospital in Mehdipatnam, to equip police personnel with life-saving CPR skills. Speaking on the occasion, Commissioner Anand emphasised the significance of CPR training, stating that it will not only benefit police personnel but also the general public in emergencies. He thanked Mythri Hospital for its support in training 1,409 police personnel in the first phase and announced that 1,248 officers from the Hyderabad City Police will participate in the second phase. PTC/HYD10

**BHATTI:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka today met Himachal Pradesh Chief Minister Sukhvinder Singh Sukhu in Delhi. During the meeting, Telangana formally submitted a letter of interest for the SELI (400 MW) and

MIYAR (120 MW) hydroelectric projects. Deputy Chief Minister requested the Himachal Pradesh Chief Minister to expedite the draft MoU, assuring that Telangana would proceed with the agreement swiftly after due consideration, an official statement said. The Himachal Pradesh government recently invited proposals for 22 hydroelectric projects under the BOOT (Build, Own, Operate, and Transfer) scheme. In response, a team of officials from Telangana's power department visited Himachal Pradesh, studied the proposals, and expressed interest in projects with a capacity of more than 100 MW. PN 11

**CM-YBD:** Chief Minister Revanth Reddy has directed officials to take swift steps to establish the Yadagirigutta Devasthanam Board (YDB), modelled similar to Tirumala Tirupati Devasthanams (TTD). During a review meeting held at his residence yesterday. The Chief Minister suggested several revisions to the draft framework for the formation of the Dharmakartala Mandali. He emphasised that, similar to Tirumala, politics should have no place in the administration of the Yadagirigutta temple. He also stressed the need for measures to uphold the sanctity of the shrine. Revanth Reddy also recommended modifications to provisions concerning various spiritual and service programs to be undertaken by the temple. PN 10



**TG-MAHATMA:** Telangana joined the nation in paying tributes to Mahatma Gandhi on his 77th death anniversary today. The day, observed as Martyrs' Day, commemorates Gandhi’s sacrifice and honours all those who laid down their lives for India’s freedom. Gandhi's followers organized prayer meetings across the state, rendering his favourite bhajans. Governor Jishnu Dev Varma, Chief Minister Revanth Reddy, Ministers Tummala Nageswara Rao, Ponguleti Srinivasa Reddy, and Ponnam Prabhakar along with Chief Secretary Shanti Kumari, DGP Jitender,

Chief Minister's Advisor Vem Narender Reddy and other senior officials, paid floral tributes to the Father of the Nation at Bapu Ghat in Hyderabad. PN 9

**BRS:** Hyderabad Mayor Gadwal Vijayalakshmi suspended Bharat Rashtra Samithi (BRS) corporators for protesting against Telangana government during a council meeting today. The BRS Corporators held placards and raised slogans during the council meeting, alleging that Congress government's promises remain unfulfilled. The Corporators moved towards the Mayor's podium, leading to tense moments in the session. Amidst pandemonium the mayor presented the budget for the year 2025-26 with a outlay of 8 thousand 440 crore rupees. Earlier in the day, BRS leaders and cadre across the State protested against alleged unfulfilled promises of the Congress government. BRS working president KT Rama Rao called on party members would submit petitions to Mahatma Gandhi, detailing the failures of the Revanth Reddy-led Congress government. PTC/HYD 11

**ALL PARTY:** An all-party meeting convened ahead of the Budget Session of Parliament was held at the Parliament House complex today. During the meeting, the government sought cooperation from all political parties to ensure the smooth functioning of the Parliament session. Speaking to the media after the meeting, Rijiju said that President Droupadi Murmu will address both Houses of Parliament on the opening day tomorrow and after the President's address, Economic Survey will be presented. He further stated that day after tomorrow, the Union Budget will be presented. Rijiju mentioned that during the session, discussions will be held on the President's address, followed by discussions on the Budget. The discussions on the Budget will continue until 13th February. The Budget Session will resume again on 10th March after a recess he added. NSD 11

**GRMB:** Senior official with the Ministry of Jal Shakti A.K. Pradhan has been appointed as new chairman of the Godavari River Management Board (GRMB). This appointment was officially announced by the ministry of Jal Shakti. Pradhan is with the Central Water Engineering Service and he will immediately assume his new responsibilities as chairman. PN 5

**VAISHNAW-AI:** Electronics and IT Minister Ashwini Vaishnaw has said that India will create its own foundational model of AI in the coming months. Briefing media in New Delhi today, Vaishnaw said that India's foundational model will be able to compete with the world's best model. He said a framework has been created calling for proposals to develop India's very own AI model. The Minister also announced an AI safety institution will be established. He highlighted the progress of India AI Mission which has already far surpassed its initial Graphics Processing Unit GPU targets. Vaishnaw said, a common compute facility with 18 thousand 693 GPUs has been launched and will be available for start-ups, researchers, and developers in the coming days. NSD 10

**MAHESHWAR REDDY:** BJP Legislative Party leader Alleti Maheshwar Reddy criticized the State government for failing to deliver on its election promises and neglecting the welfare of the poor. Speaking at a media conference held at the State party office in Nampally in Hyderabad today, the BJP Leader alleged that government has betrayed people from all sections of society by not fulfilling its 420 promises made during the elections. He questioned allotment of only 3,500 houses despite receiving nearly two lakh applications in Nirmal district. He urged the government to clarify criteria for identifying deserving beneficiaries and provide clear information on issuance of ration cards. PN 9

**LABOUR MEETING:** A two-day national-level meeting of Labour Ministers and Secretaries of States and Union Territories concluded in New Delhi today. The meeting was chaired by Labour and Employment Minister, Dr. Mansukh

Mandaviya. Dr. Mandaviya emphasized that his Ministry is committed to work with State Governments on reforms to benefit organized and unorganized workers. He highlighted that labour welfare for building and construction Workers, along with Gig and Platform Workers, is a top priority for the government. NSD 7



**JPC-WAQF:** The Joint Parliamentary Committee on the Waqf Amendment Bill under the chairmanship of MP Jagadambika Pal submitted its report to Lok Sabha Speaker Om Birla today in Parliament house. NSD 3

**HEADLINES**

1. An all-party meeting held ahead of Budget Session at the Parliament House complex. Government seeks cooperation from all political parties for smooth functioning of the Parliament session.
2. Telangana evinces interest in hydel power projects in Himachal Pradesh.
3. BJP Legislative Party leader Alleti Maheshwar Reddy criticizes State government for failing to deliver on its election promises and neglecting the welfare of the poor.
4. Electronics and IT Minister Ashwini Vaishnaw says that India will create its own foundational model of AI in the coming months.

**ORDER**

ALL PARTY – BHATTI – LABOUR MEETING — JPC WAQF- MANA MITRA – GRMB-

**BREAK**

BRS - MAHESHWAR REDDY – TG MAHATMA – VAISHAW AI –-POLICE CPR – CM YDB- OTHER ITEMS IF ANY

**MANA MITRA:** In a first of its kind in the country, the Andhra Pradesh government launched 'Mana Mitra', a WhatsApp-based governance service today. State Information and Technology Minister Nara Lokesh unveiled the initiative at his residence in Undavalli. The government has designated the number **95523 00009** as the official WhatsApp number to deliver services to the citizens of the State. The initiative aims to provide essential information, take feedback from the public, and streamline citizen services. DESK 7(ONLY FOR URDU)